
# కసుగాయ

ఐతా చంద్రయ్య



సికిందరాబాద్ రైల్వేస్టేషన్ సమ్మక్క సారక్క జాతర లాగుంది. ఎక్కడా నిలువ నీడలేక మెగాసిటీ జనాలంతా అక్కడికే చేరుకున్నట్టు... మహా సందడిగా ఉంది. చాయ గరం... వేడి కాఫీ... ఇడ్లీ... వేడివేడి ఇడ్లీ... ప్లాటు ఫారమ్మీది కేకలు వచ్చీపోయే రైళ్ల కూతలతో పోటీ పడుతున్నాయి. మధ్యాహ్నం కాలేదింకా.

కనకదుర్గమ్మ గుడిని కళ్ళారా చూద్దామనే ఆతృత అధిక మైందేమో... కృష్ణా ఎక్స్‌ప్రెస్ కూతవేసి విజయవాడ వైపు కదిలింది. కృష్ణా కిటికీ లోంచి ప్రపంచం వింతగా, కొత్తగా కనపడుతోంది బాలమణికి. ఆరేడంతస్తుల అపార్ట్‌మెంట్స్, పెద్ద పెద్ద భవనాలు, బిజీ రోడ్లు... లోకమెంతో మారిపోయింది. చేతులున్న రైలు టికెట్‌ను మరోసారి చూసుకుని పర్సులో దాచేసింది. పర్సు గుండెల మధ్య దాగుంది. ఎత్తైన గుండెలు... అప్పుడే పితికిన పాలలో పసుపూ కుంకుమ రంగరించినట్టున్న దేహఛాయ, నున్నగా పొంగుకొచ్చిన చెక్కిళ్లు... తానిప్పుడు సంపూర్ణ యవ్వనవతి. వయసు సొగసులు, మిసమిసలు దాచుకుంటే దాగుతాయా! తనకు తాను తడుముకున్న చూపులు తిరిగి కిటికీ బయటికొచ్చినై.

రైలు సిటీ సరిహద్దులు దాటింది. అదిగో... దుక్కచేను... ఏపుగా పెరిగిన దుక్కచేను... మధ్యన మంచె. మంచె మీద ఒడిసెల ఊపుతున్న పల్లెటూరి పిల్ల... పల్లె పాట పాడుతోంది. అవును... మంచె, మక్కచేను, ఒడిసెల... తన గొంతు గోడల్ని ఒరుసుకుంటూ స్వేచ్ఛగా దూసుకొచ్చిన పాట... అదే గదా... కల్లా కపటం తెలీని తన జీవితం తొలి మలుపులో కల్లోలానికి గురైన వైనం...

అప్పుడు... తానో కూపస్థ మండూకము. వయసు పదమూడు దాటలేదు. మంచి, చెడుల మర్మాలు తెలియకున్నా... శారీరకంగా ఈడేరింది. దొరవారి మంచె మీద దర్జాగా ఒడిసెల ఊపుతూంటే... పచ్చని మక్కచేను మధ్య... ఉత్సాహం, ఉబికొచ్చేది. ఓ రోజు...

'బాలిపోరి పెద్దమనిషైంది గదా. ఇంగ దాన్ని ఇంట్లనే ఉండుమనాలె' అంట్లు తోముతూ అంది తల్లి తండ్రితో.

పెద్దమనిషవడ వంటే...?!

ఓహో! గప్పుడు మూడ్రోజులు తననో మూలకు కూచోబెట్టి కుడుక లేసింద్రు. ఐదో రోజున అరిసెలు తినవెట్టి పండుగ చేసింద్రు... అదే కావచ్చు.

'పిచ్చిదానా! మనకేమన్నా పెద్దలిచ్చిన ఆస్తిపాస్తులు, భూమి జాగలున్నయా? కూకుండి తింటే ఇల్లు ఎట్లా గడుస్తది? నా జీతమెంత? నీ జీతమెంత?' తండ్రి నెత్తిరుమాలు సర్దుకుంటున్నాడు. 'వాటితోని మన నలుగురి నాలుగేళ్లు నోట్లెకు వోతయా? పోరడేమో చిన్నోడాయె. పోయిన యాడాది వాణ్ని బడికి దోలిచ్చినందుకు దొర అగ్గిమీద గుగ్గిలమోలె చిటపటలాడవట్టె...'

'గోపిగాన్ని బడికి దోలిస్తివి. బాలిపోరిని బంద్ జేస్తివి!'

'గట్లజేస్తెనే గదా దొర కోపం చల్లారింది. బాలమణికి గూడా యాడాదికో తూమెడు వడ్లు ఇస్తున్నడు. దానికి పండుగ జేసినప్పుడు దొర్సాని కొత్తబట్టలు వెట్టె. అక్కెర వడ్డప్పుడల్లా ఐదో పదో ఇస్తుందా తల్లి. ఇప్పుడు బాలిపోరి పని బంద్‌జేస్తె మన బతుకులు చాకిరి బండలై పోతయి... తెల్సా!'

ఆర్నెల్ల కింది... అమ్మా నాన్నల మాటలు, రాజీ ధోరణి గుర్తుకొచ్చి... మంచె మీదున్న తనలో హుషారెక్కువైంది. ఒడిసెల ఊపుకు తోడు పాట పారుకొచ్చింది.

'షోలపురం బోయినాను, సోలెడొడ్లు దెచ్చినాను
అవ్వగదా దంచవే! - ఉఊ నేను దంచపో!
అయ్యగదా దంచవే! ఉఊ నేను దంచపో!...'

ఎటో చూస్తున్న కండ్ల మీద ఎవరివో చేతులు... పాట ఆగిపోయింది.

'ఏయ్! ఎవ్వలూ... అరె! మంచె మీద గిదేంది? కింద వద్దం...' కండ్ల మీంచి చేతులు లాగేస్తుంటే కిలకిలా నవ్విండు. చక్కిలిగింతలు వెట్టిండు. వెనక్కు తిరుగుతూ తానూ నవ్వింది.

... జనార్ధన్... చిన్నదొర. పెద్దదొర కొడుకు. ఇంటర్‌ల పాసై ఇంటికాడున్నడు. అదేదో ఎంసెట్ పరీక్ష కోసం తయారైతున్నడటా. అందుకు మొందెన్నో సార్లు మంచె కింద అతన్తో దాగుడు మూతలాడుకుంది. వరంగల్ నుంచి తెచ్చిన కొబ్బెరి మిఠాయి, బిస్కిట్లు ఎన్నోసార్లు తినిపించిండు. అవెంత బాగుంటయో!

'గిదేంది దొరా! దాగుడు మూతలు మంచె మీదాడుకుంటరా! కిందవడిపోమా!' అడిగింది. ఆ చెయ్యి తన చెంప మీద వడింది. గమ్మత్తుగుంది.

'ఐతే... కిందికే పోదాం పా!' అంటూ కోవా పేడా నోటి కందించిండు. నవ్వుకుంట తుల్లుకుంట కిందికి రాంగనే పెదాల మీద ముద్దువెట్టుకున్నడు. కమ్మగా, తియ్యగా... ఎట్లనో ఉంది. 'నేనేమన్నా బుచ్చిపోరినా?' అంటుండే శరీరమంతా కరెంటు షాక్ కొట్టినట్టుంది. కిలుక్కున నవ్విండు.

'కాదుగాని... గిట్లజేసుకుంటే మంచిగుంటదని మా కాలేజిల దోస్తులు చెప్పింద్రు' అంటూ తన సన్నని నడుమును చేతులతో చుట్టేసిండు. నరాలల్ల ఏదో పాకినట్టైంది.

'ఏమో... గివన్ని ఏంటియో... ఎందుకో!' విడిపిం[illegible]బో యింది. కాని... చేతులు మరింత బిగుసుకు పోయిన[illegible]

ఒంటి మీద ఎక్కడెక్కడో ముద్దుబెట్టుకున్నడు. ఏదేదో చేస్తుంటే... ముందు బాధ అన్పించింది. ఆ తర్వాత ఆట బాగన్పించింది. అది... ఏందో కాని... రోజు గట్లనే ఆడుకునుడు.

పదిహేను రోజులైందో కాలేదో జనార్ధన్ దొర కనబడలేదు. నెల రోజులెట్లా గడిచినయో... తనకెట్లానో ఉంది. జనార్ధన్ ఉంటే బాగుండేదన్పించింది. రోజులు గడుస్తున్నయి.

మక్కచేను కోస్తున్నప్పుడు... తనకేమైందో ఏమో... కడుపులో ఏదో గడ్బడు... బులుక్కున వాంతి జేసుకుంది. తల్లి పక్కన చేరుకుంది. కళ్లు తిరుగుతున్నై. దునియా కింది మీదై పోతున్నది. మక్కచేనూ, మనుషులూ గిర్రుగిర్రున తిరుగుతూంటే కాళ్లకింది నేల కదిలిపోయింది. నిలదొక్కుకోలేక చెట్టు మీంచి రాలిన పువ్వోలె కింద పడిపోయింది.

మెలకువ వచ్చేసరికి... ఇంటిలో మంచమ్మీదుంది. అమ్మ... కొంగు నోట్లో... వెక్కివెక్కి ఏడుస్తోంది. నాన్న తలపట్టుకుని ఓ మూలన కూచున్నడు. తనకంతా అయోమయం.

'నాకేమైందమ్మా?' లేచి కూచోబోయింది. పొద్దంతా నిట్టెండలో రాళ్లు మోసినట్టు... ఒళ్ళంతా నీరసంగా ఉంది. శక్తినంతా పుంజుకుని కూచోగలిగింది. భూమి భూచక్రమోలె తిరుగుతుంది.

'నువ్వు నెల దప్పిన వటనే...' అమ్మ గొల్లుమంది.

'అం...టే... ఏందదీ?' ఏదో అర్థమై... కానట్టుంది.

'నువు మూడో నెల గర్భవతి వటనే దరిద్రం ముండా...' అమ్మ గొంతు కీచుమంది. విడిపోయిన తల వెంట్రుకలు మొహమ్మీద పరుచుకున్నయి. 'గిప్పుడే... గిదేం పోయే కాలమే పాపపు ముండా... ఎవడే..? ఎవని సోపతి జేసినవే?' దబాదబా లెంపలు వాయించింది. నెత్తి మీద పిడుగు పడ్డట్టయింది. అమ్మకంత కోపం ఎప్పుడూ రాలేదు. తనకు ఏడుపొచ్చింది.

అరెరే... జనార్ధన్ దొరతోని గట్ల ఆడుకుంటే గిట్ల అయిందా! గిట్లయితదని దొర గూడా చెప్పలేదు.

'గా పోరికేం దెల్సే?' అమ్మ భుజాలు పట్టి నాన్న పక్కకు తీసుకెళ్ళిండు. 'ఓ చెంపగొడ్తే పాలు, ఇంకో చెంపగొడ్తే నెత్తురు. ఎవడో మోసం జేసినట్టుంది' నెత్తికొట్టుకుంటూ గోడుగోడుమన్నాడు. అమ్మానాన్నలు ఒకరినొకరు సముదాయించుకున్నారు. ఆతర్వాత తనను బుజ్జగించి పక్కింటి నుంచి బదులు దెచ్చిన గంజి తాగిపించి అడిగింద్రు.

జనార్ధన్ దొరతోని మంచె కింద, దుక్కచేన్ల... జరిగినదంతా

చెప్పేసింది. బీరపువ్వోలె బీరిపోయింది.

'అయ్యో బిడ్డా! పులినోట్లె తలకాయ పెట్టినవే!' ఏడుపందుకుంది అమ్మ. తనకు దయ్యం బట్టినట్టనిపించింది.

'గట్లాడుకుంటే గిట్లయితదని నాకు తెల్వదమ్మా!' అమ్మ ఒడిల తలదూర్చి ఏడ్వడం తప్ప తనకేమీ మిగలలేదు.

ముగ్గురి ఏడ్పులు, అర్పులు, పొయ్యిలో పొగ రాలేదా రోజు... పక్కింటి సాయమ్మ వచ్చి సముదాయించింది.

'గీ సంగతి పెద్దదొరకు జెప్పి న్యాయమడగాలె' సలహా ఇచ్చింది. అమ్మానాన్నల నోర్లు దొరవారి గేటు తలుపులోలె తెరుచుకున్నయి. మొహాల నిండా భయం... బుగులు...

'వామ్మో... పెద్ద దొరనా?' నాన్న వణికిపోయిండు.

'గట్ల భయపడ్తే ఎట్లా? గీ బుడ్డపోరికో బుడ్డదో, బుడ్డోడో పుడితే ఇజ్జత్ ఉంటుందా? ఇంగ దీనికి పెండ్లయితదా? అడిగితే పెద్దదొర ఏం జేస్తడు? తలకాయలు కోస్తరా? మానం బోయినంక ప్రాణమెందుకు?' సాయమ్మ మాటలు ఆలోచింపజేసినయి. ఆమె నూరిపోసిన ధైర్యమే అమ్మా నాన్నల్ని కదిలించింది. తల్లిదండ్రుల వెంట తానూ వెళ్ళింది. అమ్మ అంతా చెప్పింది. నాన్న పెద్దదొర కాళ్లు పట్టుకుని బతిమాలిండు. వానకాలం ఆకాశమోలె దొర మొహమ్మీద రంగులు మారినై.

'ఓర్నియవ్వ! కావురంబట్టిన పోరి ఖరాబు తిరుగుళ్ల కల వాటు [illegible]... గా తప్పు నా కొడుకు మీదేస్తున్నావురా!' దొరకు బా[illegible]మొచ్చింది. మొహం వికారమైంది. కనుగుడ్లు ఎర్ర గచ్చకాయలై ముందుకొచ్చినై. 'గా బాలిపోరిని బడికి పోవద్దన్నానని గిదో నింద మోపుతున్నార్రా బాడ్కావ్. పాపం గరీబోల్లు గదాని పోరికి గూడా వడ్లు కొలుస్తుంటే దోషమైనాదే ముందా!' బిగుసుకున్న పిడికిలి పైకెత్తి గుర్రుమిండు.

'అయ్యయ్యో! కాదు దొరా!' నిలువెల్లా వణికిపోయింది అమ్మ. 'చిన్నదొర ఒరంగల్ కాలేజిల సదివిండు గదా. కాలేజి పిల్లలకు అన్ని తెలుస్తయటా. గీ పోరికింకా ఏమీ తెల్వదాయె...' చేతులెత్తి మొక్కింది.

'ఆ... నోట్లె వేలు పెడితే చీకదు. ఏమి తెల్వందే ఎవని పక్కల పండందే గట్లెట్ల ఐతది?' ఎకసక్కాలాడిండు.

'ఏదో ఐపోయింది. మీకు పుణ్యముంటది. చిన్న దొరకు బాలి పోరితోని పెండ్లి చెయ్యండ్రి దొరా!' నాన్న మళ్ళీ కాళ్లు మొక్కబోయిండు. కాలు జాడించి తన్నిండు. నాన్న వెల్లకిలా పడిపోయిండు.

'అరె నీయవ్వ! నక్క ఎక్కడ, నాకలోక మెక్కడ! పూటకు గతిలేక పూరి గుడిసెలున్న నీ పోరిని గీ బంగ్లా ఇంటి కోడల్ని చెయ్యాలని ప్లాను వేసిండ్రా!' నాన్న వీపు మీద పిడికిలి గుద్దులు పడుతున్నై. పెద్దదొర గల్లాబట్టి బజార్లకు గుంజుక రావా[illegible]న్నంత కోపమొచ్చింది తనకు. కాని... ఏమీ మా[illegible]ద్దని అమ్మ అంతకు ముందే ఒట్టు వెట్టించుకుంది.

ఎన్నిసార్లు కాళ్లు మొక్కినా, ఎన్ని దెబ్బలుదిన్నా రాతిగుండె కరగలేదు. దెబ్బదిన్న ముగ్గురు మొహాలు చేసుకుంటే ధైర్యమొచ్చింది. అమ్మ చెయ్యివట్టి నాన్న 'ఇంగ రావే! గీ సంగతేందో ఊరోళ్లకే చెప్దాం.పా... ఊర్లెకువోదాం పా!' వెనక్కు తిరిగిండు.

'జెర ఆగుండ్రి....' లోపలి నుండి దొర్సాని ఉరిమింది. దొరను లోపలికి పిలుచుకుంది. వాళ్లేమి మాట్లాడుకున్నరో! ... రాతిగుండెల తేమ పుట్టిందేమో... దొర బయటికొచ్చి కూచొమ్మన్నడు... జీతగాణ్ణి పంపించి సర్పంచ్‌ను, కులం పెద్దను పిలిపించిండు. ముందు వాళ్లంతా లోపల ఏదో మాట్లాడుకుని బయటికొచ్చి కూచున్నరు.

'చూడు తమ్మీ!' కులం పెద్ద నాన్న వీపు నిమిరి సముదాయింపుకు దిగిండు. 'బుద్ధి దెల్వని పోరగాండ్లు బొమ్మలాట ఆడుకున్నరనుకోవాలె. గాయింత దానికి మనతోని దొరను వియ్యమందుకొమ్మంటే బాగుంటదా? కయ్యానికైనా వియ్యానికైనా కులం, స్థలం, ఆస్తి, అంతస్తులు చూస్కోవాలె గదా! ఈ సంగతి ఇంకా ఊరందరికి దెల్వది...'

'మరి... గా పోరి సంగతేందయ్యా? చిన్నదొర దాన్ని చెడగొట్టిండు గదా!' అమ్మ ఆగలేక ఎగవడింది.

'ఛీ నీయవ్వ!' సర్పంచ్ నవ్వేసిండు. 'ఇగో... పోరగాండ్లు కబడ్డి ఆడుకుంటుంటే దెబ్బదల్గి కాలిరిగితే ఏం జేస్తరు? గిదీ గట్లే అనుకోవాలె. ఇంకా మూన్నెల్లు దాటలేదన్నది డాక్టరమ్మ. గిప్పుడే గా కడుపు తీసేయిస్తే పీడావాయె. లొల్లి లేదు లొకారం లేదు. గుట్టుచప్పుడు కాకుండా అంతా జరిగిపోతది. ఖర్చంతా దొరవారిదే. ఆ టెన్క నీకో వెయ్యి రూపాయలిస్తడు. ఎప్పటి లెక్క ఉండుండ్రి...'

అమ్మానాన్నలు మొహాలు చూసుకున్నరు. తన మనసుల గాలి దుమారం రేగింది. కళ్లు చిన్నదొర కోసం వెతికినయి. కాని... లాభం లేదు. ధైర్యంగా నోరు తెరుచుకుంది.

'చిన్నదొరను పిలిపించి అడుగుండ్రి దొరా! మేము లగ్గం జేసుకుంటం...'

'నీ యవ్వన్ గాడ్దులు...' పెద్ద దొర పళ్లు పటపట లాడినై. దొర్సాని సైగ అందుకుని సర్పంచ్ ఆపేసిండు.

'సూడు బిడ్డా!' సర్పంచ్ తన దిక్కు తిరిగిండు. 'ఇది చిన్న దొర, నువ్వు కలిసి చేసిన తప్పు. సూదిని అటూ ఇటూ తిప్పుతూంటే దాని బెజ్జంల దారం ఎక్కుతుందా? నువు చిన్న పిల్లవు. కసుగాయవు. పెద్ద తప్పు జేసినవు. ఆకు మీద ముల్లు వడినా.. ముల్లు మీద ఆకు వడినా చెడిపోయేది ఆకు. గట్లనే ఆడదాని బతుకు గూడా. పెద్దదొర తలుచుకుంటే నీ బతుకు కుక్కల చింపిన ఇస్తారై పోతది. నువు నోర్మూసుకుని పెద్దోల్లు చెప్పినట్టు విను...' అంతే! ఇనుప సలాకల ఒత్తిడికి ఈగలు నలిగిపోయినై.

> 'ఇగో... పోరగాండ్లు కబడ్డి ఆడుకుంటుంటే దెబ్బదల్గి కాలిరిగితే ఏం జేస్తరు? గిదీ గట్లే అనుకోవాలె. ఇంకా మూన్నెల్లు దాటలేదన్నది డాక్టరమ్మ. గిప్పుడే గా కడుపు తీసేయిస్తే పీడావాయె. లొల్లి లేదు లొకారం లేదు. గుట్టుచప్పుడు కాకుండా అంతా జరిగిపోతది. ఖర్చంతా దొరవారిదే. ఆ టెన్క నీకో వెయ్యి రూపాయలిస్తడు. ఎప్పటి లెక్క ఉండుండ్రి...'

అమ్మా నాన్నల నోర్లు మూతవడిపోయినై. తన తల నేలకు వేలాడింది. అదే రోజు... రాత్రికి మంత్రసాని ఏదో ఇంజక్షనిచ్చింది. తన కడుపులో బాధ... కడుపుల నరాలు తెగిపోతున్నంత బాధ. నరక యాతన... అమ్మా, మ్మా అని మొత్తుకుంటూనే ఉంది తను. ఇటు మెడగోసిన మేక లెక్క మొత్తుకుంటూ అటు కడుపు లోంచి ముద్దలాంటిదేదో పడిపోయింది. కాని... తనలో కోపం, ప్రతీకార వాంఛ అగ్నిజ్వాలలా రగులుకుంది.

నంగనాచి, తుంగబుర్రోలె గన్ని మాటలు చెప్పి, గంత పంజేసిన చిన్న దొర పత్తాకు లేడు. ఎవలకూ తెలవద్దనుకుంటే అందరికీ తెలిసిపోయింది. వీధి జనాలు వింతగా చూస్తున్నరు. 'ఏం దొర్సానీ!' అనో, 'గడీల చిన దొర్సాని' అనో 'గడీల ఉందామనుకుని గుడిసెలనే ఉండిపోయింద'నో వ్యంగ్య బాణాలు విసుర్తూనే ఉన్నరు. దెప్పి పొడుపులతో కాకుల లెక్క పొడుచుకు తింటున్నరు. అమ్మా నాన్నలు ఏడుస్తూనే ఉన్నరు.

జనార్దన్ దొర కనపడితే... నా చెంపల్ని పట్టుకున్న ఆ చేతుల్ని నరికెయ్యాలె.వాని మెడకాయ కసకస కోసెయ్యాలె... ఒళ్లంతా మండిపోతుంది. పదిహేను రోజులు గడిచినై.

జనార్దన్ దొర వచ్చిండటా! నిన్ననే వచ్చిండటా! రాత్రికి వరండాల మంచమ్మీద పడుకుంటడు... తన కసన్నీ తెలుసు. ఉక్రోశం, ఉద్రేకం, ఉద్వేగం, తెగింపు... ముదిరిపోయినై. రాత్రికి... అమ్మా నాన్నలు నిద్రబోతున్నరు. మూలకున్న గొడ్డలి తన చేతికొచ్చింది. ఒక్క పరుగుతో గడీలకు చేరుకుంది. ఒకదెబ్బ... జనార్దన్ దొర కేకలు... బంగ్లా దద్దరిల్లింది. అంతా పరుగెత్తుకొస్తుండ్రు. మరో దెబ్బ... జనార్దన్ లేచి కూచున్నడు. అరరే... దెబ్బలు మెడమీద పడలేదన్నమాట... కన్ను మూసి తెరిచినంత సేపట్ల వెనక నుంచి ఓ జీతగాడొచ్చి గొడ్డలి గుంజుకున్నాడు.

వామ్మో... వామ్మో... నా కాలు తెగిపోయిందే... జనార్దన్... చిన్నదొర మొత్తుకుంటుంటే తనలో తృప్తి... ఆనందం. లైటు వెలిగింది. మంచమ్మీంచి రక్తం ధారలు కట్టింది.

'కాపురం కండ్లకెక్కినాదే పోరీ!' పెద్దదొరకు పిచ్చెక్కినట్టైంది. తన వీపు మీద గుద్దుల వర్షం కురిసింది. అదే గొడ్డలితో తనను నరకబోతుంటే దొర్సాని ఆపేసింది.

తెల్లవారగానే పోలీసులు రావడం... అమ్మానాన్నల అంగలార్పుల మధ్య తనను తీసుకెళ్ళడం... కోర్టు, విచారణ... కొత్త కొత్త అనుభవాలు, వింతవింత దృశ్యాలు... కోర్టులో తన తరపున వాదించే వారు లేరు. వేధింపులు, అవమానాలు భరించలేక అమ్మానాన్నలు ఉరేసుకు చావడం... తనెంతో కలచివేసింది. కనిపెంచిన అమ్మానాన్నల శవాలను కూడా చూడలేదు. గుండెలు మెలిపెట్టినై. వెక్కివెక్కి ఏడుస్తూ జైల్లో కూచుంటే 'ఎందుకేడుస్తున్నవే పోరీ?' అని అడిగిందో ముసలి గార్డు.

అతడో ఆత్మబంధువులా కన్పించిండు. అంతా చెప్పేసింది. అతని కళ్లల్లో నీళ్లు తిరిగినై. 'జరిగిందంతా కోర్టుల చెప్పెయ్'మన్నడు. 'నిన్ను చిన్నపిల్లల జైల్ల ఉంచుతరు. అక్కడ మంచిగ చదువుకో' కళ్లద్దుకుంటూ సలహా యిచ్చిండు.

కోర్టుకంతా చెప్పేసింది. జడ్జీగారు తనవోసారి తేరిపార చూస్తుంటే భయమైంది. ఐదేళ్ల జైలుశిక్ష పడింది. బాల నేరస్తుల కారాగారము తన పాలిట సంస్కరణాలయమైంది. మూడు నెలల్లో ఎస్సెస్సీ, ఆ తర్వాత ఇంటర్, విడుదలయ్యే ముందు డిగ్రీ ఫైనల్ పరీక్షలు... పూర్తయి పోయినై. ఐదేళ్లలో ఎంత మార్పు! ఇప్పుడు తానో విద్యావంతురాలు. ఇంటర్ పరీక్షలకు తాను తయారవుతున్నప్పుడు తమ్ముడొచ్చి కలిసిండు. తనివితీరా మాట్లాడిండు. వాడూ చదువుకుంటున్నాడట. సంతోష మన్పించింది. అప్పుడప్పుడు వచ్చి కలుస్తున్నడు. చిన్నదొర సాయం జేస్తున్నాడంటున్నడు. పెద్దదొర నెవరో చంపేశారని, చిన్నదొర డాక్టరైండని, అతని కాలు నప్పుడే కొట్టేసిండ్రని... వాళ్లంతా వరంగల్లుల ఉంటున్నారని వాని ద్వారానే తెలిసింది. నెల రోజుల క్రితం కలిసినప్పుడు ఎన్నో చెప్పిండు.

'సరే... ఓ నెల రోజుల తర్వాత విడుదలవుతున్నా' అంది తను. 'తెలుసక్కా. నువ్వు డిగ్రీ ఫైనల్ పరీక్షలిస్తున్నవట గదా' అడిగిండు. అవునన్నది తను. తనవోసారి తమ్ముడు కింది నుంచి మీద్దాకా చూసి 'నువ్విప్పుడు... చానా బాగా ఉన్నవక్కా...! అమ్మవారి లెక్కున్నవ్!' అన్నడు. తనను తానోసారి చూసుకుంది. ఐదేళ్ళ క్రితం. తానో మొగ్గ... తెలిసీ తెలియని వయసు. ఇప్పుడు ఒంపుసొంపుల వయ్యారి భామ. నవ్వొచ్చింది... అవును... వయ్యారి భామనే... కృష్ణా ఎక్స్‌ప్రెస్ కూత వేసింది.

'ఏందమ్మాయ్! నీలో నువ్వే నవ్వుకుంటున్నావు. ఎక్కడికెల్తున్నవ్?' ముందు సీట్లో కూచున్న ముసలాయన పలకరింపు.


నిజమే! రైల్లో ఉన్నాను గదా!

'ఆ... ఏదో గుర్తుకొచ్చింది పెద్దయ్యా!' పైట సర్దుకుంది. చూపులు పక్కకు మళ్ళినై. సూటు బూటు యువకుని

(మిగతా 29వ పేజీలో)

# పదచదరంగం-17

కూర్పు:
ఎన్.పార్థసారథి



## ఆధారాలు

### అడ్డం

1.జగత్సేవ
3.కుస్తీపట్లు - హస్త ప్రహరణాలు
7.చక్రధరుడు
8.బ్యాంకు
9.వీడూ వాడూ రాసుకుంటే బూడిదే రాలుతుందట
12.నెమలి
13.దీనికి సూచన కాలు దువ్వడమే
17.జాబు
18.దేవుని భార్య
19.చకార గుళ్లు
22.సిగపట్లు
23.గాడిద పిల్ల ఇలాగే ఉంటుంది

### నిలువు

1.మెదడు చేసే పని
2.విలుకాడు
4.కీడు
5.మంచుకొండ
6.దిట్టతనము
10.దుఃఖము
11.హరిహర పుత్రుడు
14.తొందరగా
15.నదీ జలాలు వివాదంలో పడ్డాయి
16.బొమ్మకి వికారం తగిలిస్తే ఇలాగే ఉంటుంది
20.చుక్కలేని ధూమకేతువు
21.పరదేశం

### పదచదరంగం-16 సమాధానాలు:

**అడ్డం**

1.ఏమరుపాటున
5.జీను
6.మరణం
7.వ్యథ
11.లోపాముద్ర
12.అనపత్య
14.నిద్ర
15.మాధురి
16.రుక్కు
19.తిరుమలగిరి

**నిలువు**

1.ఏణి
2.రుధిరము
3.టుటో
4.రాజీవలోచని
8.అసత్యవాక్కులు
9.చమురు
10.పూనకం
13.మధుబాల
17.పొరు
18.పూరి

(9వ పేజీ తరువాయి)

చూపులు -తేనె తుట్టచుట్టూ కందిరీగల్లా తన మొహమ్మీదనే తచ్చాడుతున్నై. తల దించుకుని సుదీర్ఘంగా నిట్టూర్చాడతడు.

'గోపీ! వరంగల్ స్టేషనొచ్చింది రెడీగున్నావా?' అంటూ సీటు వెనక నుండి ప్లాస్టిక్ కాలు తీసి ఎడమ కాలు కతికించుకుని బెల్టు చుట్టుకుంటున్నాడు.

అయ్యో పాపం! సగం కాలు లేదు. పెట్టుడు కాలు నిజమైన కాలులాగానే ఉంది. మనిషి అందగాడే.

'నేను రెడీ... కాని అక్క మనను గమనించాలి గదా!'

ఎక్కడో విన్న గొంతు అది. తల స్ప్రింగ్‌లా తిరిగింది. వాడు..తమ్ముడు గోపాలే!వెదకబోయిన తీగ వేలికి తగిలింది.

'గోపీ' బాలమణి కళ్లల్లో ఆనందం, ఆశ్చర్యం. నేను నీ కోసమే వస్తున్నానురా!' నరాలలో నూతనోత్సాహం.

'మేము నీ వెంటనే వస్తున్నామక్కా! నువ్వు మమ్మల్ని చూడలేదు'... మాటలు కావవి, మాణిక్యాల మూటలు.

'మేమంటే...!' కనుబొమలు ధనుస్సు ఆకారాలైనాయి.

'ఆ చిన్న దొర, నేను. జనార్ధన్ దొర మెడిసిన్ పూర్తైంది. నీ కోసమే ఎదురుచూస్తున్నాడు. నా మంచి చెడ్డలు చూస్తున్నదక్కా!' గోపీ కళ్లు మణిదీపాలైనాయి.

బాలమణి అంతరంగములోని ఆశ్చర్యావేశాలు... పైకి... పైపైకి పాకి మొహాన్ని మంకెన పూవులా మార్చేసినై. సీటు నుంచి ముందుకు జరిగాడు జనార్ధన్.

'నేనిప్పుడు దొరను కాదు బాలమణీ. డాక్టర్ జనార్ధన్‌ను. నిన్ను నా భార్యగానే భావిస్తున్నాను. అందరి ముందు మూడు ముళ్లు వెయ్యాలని ఆరాట పడుతున్నాను. ఇప్పుడు మా నాన్న లేడు. మనిష్టం. అమ్మ ఆశీస్సులున్నాయి.' గుండెల్లోంచి వస్తున్నాయా మాటలు... మొహం నిర్మలాకాశం లాగుంది. పక్కనున్న గోపాల్ భుజమ్మీద చెయ్యేసి దగ్గరకు లాక్కున్నాడు. ఇరవయ్యేళ్ల వయసులో అరవయ్యేళ్ల నిర్వేదపు చిరునవ్వు పెదాల మీద కదిలింది. రైలు వేగం తగ్గుముఖం పట్టింది. జనార్ధన్ కళ్లలోకి సూటిగా చూస్తూ గంభీరంగా మారింది.

'మనమింకా కసుగాయలం కాదు డాక్టర్ సాబ్! ముందున్నది ముసళ్ల పండుగ. జీవితమంటే పోరగాండ్ల ఆట కాదు గదా!'

'అన్నింటికీ నేనున్నాను బాలమణీ' గొంతు వణుకుతూంటే గోపాల్ ఆసరాతో లేచి నుంచున్నాడు.

'నేనాలోచించుకోవాలి. గతాన్ని బేరీజు వేసుకుని భవితకు బాటలు వేసుకుంటే బాగుంటుంది గదా!'స్థిర నిర్ణయం. 'పదరా గోపీ!'బాలమణి సూట్ కేసందుకుంది. ★